# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 290 | వరంగల్ | ఆదివారం, 23 ఆగస్టు 2026 | పేజీలు : 02


## బమ్మెర పాఠశాలలో మాక్ ఎలక్షన్స్




**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు, ఓటు హక్కు వినియోగం, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన కల్పించేందుకు జెడ్‌పీహెచ్ఎస్ బమ్మెర పాఠశాలలో శనివారం మాక్ ఎలక్షన్స్ నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి పోతుగంటి నర్సయ్య హాజరై, మాక్ ఎలక్షన్స్‌లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరులు, ఉపాధ్యాయ బృందంతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు.





## ఎల్నినో ప్రభావం.. పంటలపై అప్రమత్తం

**జనగామ, పాలకుర్తి వాణి:** తెలంగాణ వ్యాప్తంగా జులై ఆగష్టు మాసాలలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయింది. జనగామ జిల్లా లో ఇప్పటివరకు 247 .4 మీ. మీ. వర్షం కురవగా ఇది సాధారణ వర్షపాతం కన్నా 43.2 శాతం తక్కువ. ప్రస్తుత ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడుతున్న పొడి వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటలలో తేమ సంరక్షణ, సమతుల్య పోషక యాజమాన్యం, కలుపు మరియు చీడపీడల సకాలంలో నివారణ చర్యలు చేపట్టి, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం-జనగామ కోఆర్డినేటర్ డా. వి. రమ్య సూచించారు. వరి లో ఎక్కడైతే నార్లు పోయలేదో ఆగష్టు మాసంలో వెదజల్లే లేదా డ్రంసీడర్ పద్ధతి లో విద్దుకోవడం మంచిది. వారి నార్లు పోయడం మరియు నాట్లు వేయడం ఆలస్యమయ్యే కొద్దీ రకాలను బట్టి దిగుబడి తగ్గడమే కాకుండా చీడపీడల ఉధృతి కూడా అధికంగా ఆశించే అవకాశం ఉంటుంది. ముదురు నారు నాటాల్సి పరిస్థితులలో మొక్కల మధ్య దూరం తగ్గించుకొని దగ్గర దగ్గరగా నాట్లు వేసుకుంటే దిగుబడి పై ఎటువంటి ప్రభావం ఉండదు. ప్రధాన పొలం లో కలుపు మొక్కల నివారణకు ఎకరానికి 4 కిలోల బెన్సుల్ఫ్యూరం బెన్సుల్ఫ్యూరాన్ మిథైల్ 0.6 % జి ఆర్ + ప్రేతిలాక్లోర్ + సైఫనర్ మందును 600 800 మీ. లీ నాటిన 35 రోజులలోపు పిచికారీ చేయాలి.

### కంచె రాములు నిరాహార

## దీక్ష విరమణ

**పాలకుర్తి వాణి, జనగామ** : ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిపై కొండా సుస్మిత చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కంచ రాములు చేపట్టిన 48 గంటల నిరాహార దీక్షను జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి ధన్వంతి లక్ష్మీ నారాయణ చేతుల మీదుగా విరమించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వ్యవహరించే వారిపై కూడా పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైటీడీఏ మెంబర్ డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ రాజమౌళి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు లోకుంట్ల ప్రవీణ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మాజిద్ అప్సర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వేముల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతకింది మల్లేష్, జాయ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.





# WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745






Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341